www.sakshieducation.com

New Syllabus

**02T(A)**

# TELUGU, Paper - II

*(First Language)*

**Parts A and B**

**Time : 2½ Hours]** **[Maximum Marks : 50**

***Instructions :***

1. *Answer the questions under **Part-A** on a separate answer book.*
2. *Write the answers to the questions under **Part-B** on the question paper itself in the space provided and attach it to the answer book of **Part-A.***

## Part-A

***Time : 2 Hours*** ***Marks : 35***

**I. అవగాహన ప్రతిస్పందన (15 మార్కులు)**

**1.** కింది వాక్యాలను సంఘటన క్రమంలో అమర్చండి. **5**

(అ) సముద్రుడు భయపడి పారిపోతున్నాడు.

(ఆ) సముద్రం దాటే ఉపాయమేమిటని సుగ్రీవుణ్ణి ప్రశ్నించాడు శ్రీరాముడు.

(ఇ) విశ్వకర్మ కుమారుడైన 'నలుడు' శిల్పకళా నిపుణుడు. సేతువు నిర్మించడానికి యోగ్యుడని సముద్రుడు తెలిపాడు.

(ఈ) వానరులు పెద్ద పెద్ద చెట్లను, బండ రాళ్ళను మోసుకు వస్తున్నారు. సముద్రంలో పడేస్తున్నారు.

(ఉ) శ్రీరాముడు సముద్ర తీరంలో దర్భాసనం మీద కూర్చుని సముద్రుణ్ణి ఉపాసించాడు.

**2.** కింది పద్యం చదివి, ప్రశ్నలకు జవాబులు వ్రాయండి. **5**

'సద్గోష్ఠి సిరియు నొసగును
సద్గోష్ఠియె కీర్తిఁబెంచు; సంతుష్టియు నా
సద్గోష్ఠియె యొనగూర్చును;
సద్గోష్ఠియె పాపములను చఱచు కుమారా!'

(అ) సద్గోష్ఠి దేనిని ఇస్తుంది?

(ఆ) పాపములను పోగొట్టేది ఏది?


www.sakshieducation.com

www.sakshieducation.com


(ఇ) కీర్తిని పెంచేది ఏది?

(ఈ) ఈ పద్యం ఏ శతకము లోనిది?

(ఉ) ఈ పద్యానికి శీర్షికను నిర్ణయించండి.

3. కింది పేరా చదివి **ఐదు** ప్రశ్నలను తయారు చేయండి. 5

జనపదం అంటే పల్లెటూరు. జనపదాలలో ఉండేవారు జానపదులు. జానపదులు పాడే పాటలను లేదా గేయాలను జానపద గేయాలంటారు. వీటిని ఇంగ్లీషులో ఫోక్‌సాంగ్స్ అంటారు. ఉత్తర భారతదేశంలో జానపద గేయాలను 'లోక్‌గీత్' లేదా 'లోక్ సాహిత్య' అంటారు. జానపద సాహిత్యం సమిష్టి సంపద. శిష్ట సాహిత్యం లాగా కాక, జానపద సాహిత్యం పలువురి చేతులలో పెరిగింది. ఇది దాని మొదట లక్షణం. గేయ రచనా కాలం స్పష్టంగా ఉండకపోవడం మరో లక్షణం. జానపద సాహిత్యం చాలా భాగం మనకు అందలేదు. జానపద సాహిత్యాన్ని భద్రపరచవలసిన అవసరం ఎంతైనా ఉంది.

## II. వ్యక్తీకరణ – సృజనాత్మకత (20 మార్కులు)

(అ) కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో సమాధానాలు వ్రాయండి. 2×2=4

4. హనుమంతుని పాత్ర స్వభావాన్ని సంక్షిప్తంగా వ్రాయండి.

5. "అన్నా! ఈ దైన్యాన్ని వదులు. అదే మనకు మేలు చేస్తుంది." అన్న లక్ష్మణుని మాటలను బట్టి మీరేం గ్రహించారో తెలపండి.

(ఆ) కింది ప్రశ్నకు పది, పన్నెండు వాక్యాలలో సమాధానం వ్రాయండి. 1×6=6

6. రామాయణంలోని అన్నదమ్ముల బాంధవ్యాలను మీరెలా గ్రహించారో విశ్లేషించండి.

(లేదా)

'రావణాసురుడు తన చావును తానే కొని తెచ్చుకున్నాడు', సమర్థించండి.

(ఇ) కింది వానిలో ఏవైనా **రెండు** ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి. 2×5=10

7. మీరు చూసిన పల్లెటూరులోని మనుషుల మధ్య సంబంధాలు, అక్కడి ప్రకృతి దృశ్యాలను వర్ణిస్తూ మీ మిత్రునికి లేఖ వ్రాయండి.

8. ఒక ప్రముఖ స్త్రీవాద రచయిత్రి మీ పాఠశాల వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొనడానికి వస్తున్నారు. వారిని మీరు ఏమి ప్రశ్నించదలచుకున్నారో ఆ ప్రశ్నల జాబితా వ్రాయండి.

9. 'నవ సమాజంలో విద్యార్థుల పాత్ర' అనే అంశం మీద వ్యాసము వ్రాయండి.


www.sakshieducation.com